RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 07 గురువారం 25-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## టిప్పర్‌పై వెళ్లి నామినేషన్

### చంద్రబాబు వ్యాఖ్యలకు కౌంటర్‌గా వీరాంజనేయులు కౌంటర్

అనంతపురం,ఏప్రిల్24:ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల పర్వం గురువారంతో ముగియనున్న నేపథ్యంలో ఒకవైపు ప్రచారం, మరొక వైపు నామినేషన్లతో నేతలంతా బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గ అభ్యర్థి వీరాంజనేయులు వినూత్న రీతిలో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. టిప్పర్ నడుపుకుంటూ భారీ ర్యాలీతో వెళ్లి వీరాంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. గతంలో వీరాంజనేయులును ఉద్దేశించి టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా టిప్పర్లో వెళ్లి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ రిజర్డ్వ అయిన సింగనమలలో సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మావతిని కాదని వీరాంజనేయులుకు టికెట్ కేటాయించటంపై బాబు వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. గతంలో వీరాంజనేయులు పద్మావతి భర్త వద్ద టిప్పర్ డ్రైవర్ గా పని చేసి ఆ తర్వాత సర్పంచ్ గా గెలిచాడు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం: సీఎం జగన్





శ్రీకాకుళం జిల్లా: ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి వద్ద నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు."సిక్కోలు జనం సింహాల్లా కదిలివచ్చారు. వైఎస్సార్ జిల్లా నుంచి శ్రీకాకుళం వరకూ జన సముద్రాలే కనిపించాయి. శ్రీకాకుళం జిల్లాలో జన సముద్రం కనిపిస్తోంది. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధమా?" అంటూ సీఎం పిలుపునిచ్చారు."జగన్‌కు ఓటేస్తేనే.. పథకాలన్నీ కొనసాగుతాయి. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికి ముగింపే. పేద ప్రజల గుండుచప్పుడే ఈ సిద్ధం సభ. మూడు పార్టీల కూటమి మోసాలకు చెంపచెళ్లుమనేలా సమాధానం చెప్పాలి. ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ ముందుకే. 175కు 175 అసెంబ్లీ, 25కి 25 ఎంపీ సీట్లు గెలవాల్సిందే" అని సీఎం జగన్ పేర్కొన్నారు."రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు జన సునామీ చూశాం. విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చాం. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపాం. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి.. మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయండని అడిగే ధైర్యమే సిద్ధం. మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చాం. పొత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తూ దిగజారిపోయారు. మంచి పనులు చేసానని చంద్రబాబు చెప్పుకోలేడు. అందుకే నన్ను తిట్టడమే చంద్రబాబు పని. ఇదొక రాజకీయం అవుతుందా చంద్రబాబూ.." అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. అబద్ధపు హామీలిచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. దోచుకోవడం, పంచుకోవడం వారి అలవాటు. మీ బిడ్డ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. ధనికులకు, పేదలకు వేర్వేరు చదువుల వ్యత్యాసం తుడిచివేశాం. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధం ఉండాలి. చంద్రబాబులాగా నేను మోసపు హామీలు ఇవ్వను. ఎన్నికలు కాగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన చంద్రబాబు సంస్కృతిని చూశాం. చంద్రబాబు పేరు చెబితే ఒక మంచి పని కూడా గుర్తుకురాదు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. బాబు లాంటి మోసగాడు కావాలా? జగన్ లాంటి నిజాయితీపరుడు కావాలా?. చంద్రబాబు మోసాలు, అబద్ధాలు, వెన్నుపోట్లతో నేను పోటీ పడలేను. 87 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ ఏమైంది?'' అని సీఎం జగన్ ప్రశ్నించారు."పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ బడులు సిద్ధం. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వాసుపత్రులు సిద్ధం. ఇంటింటికి పౌరసేవలందిస్తున్న వాలంటీర్ల వ్యవస్థ సిద్ధం. 600లకు పైగా సేవలందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు సిద్ధం. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాం. అక్కా చెల్లెమ్మలకు ఆర్థికంగా, రాజకీయంగా తోడుగా ఉన్నాం. కరోనా కష్టకాలంలోనూ ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం?. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క మంచిపనైనా గుర్తుకొస్తుందా?" అంటూ సీఎం ధ్వజమెత్తారు. సాధ్యం కాని హామీలను మీ బిడ్డ ఎప్పుడూ ఇవ్వడు. మీ జగన్ మార్క్.. ప్రతి పేదింట్లో కనిపిస్తోంది. మీ జగన్ మార్క్.. అక్కా చెల్లెమ్మల చిరునవ్వులో కనిపిస్తుంది. మీ జగన్ మార్క్.. ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. మాట మీద నిలబడే మీ జగన్ కావాలా?. మోసం, దగా చేసే చంద్రబాబు కావాలా? ఆలోచన చేయండి. . పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు..చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్ల ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. 10వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు.. చేశాడా?. సింగ్‌పూర్‌ని మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా?, మళ్లీ ఇదే కూటమి కొత్త కొత్త మోసాలతో వస్తుంది. ఇంటింటికి కేజీ బంగారం, బెంజ్‌కారు ఇస్తారంట నమ్ముతారా?. . ఈ మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మీరంతా సిద్ధమా?. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు వస్తున్నాడు" అని సీఎం జగన్

## టిడిపి కూటమికి షాక్

### వైసిపిలో చేరిన కీలక నేతలు
### కండువా కప్పి ఆహ్వానించిన జగన్



శ్రీకాకుళం,ఏప్రిల్24: జనం అంతా జగన్ వెంటే.. మేమంతా సిద్ధం యాత్రతో ఈ విషయం మరోసారి స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే రాజకీయంగానూ అధికార పార్టీ మరింత బలపడుతోంది. కూటమికి షాకిస్తూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. తాజాగా బస్సు యాత్రలో భాగంగా బుధవారం ఉదయం ఎచ్చర్ల నియోజకవర్గం అక్కివలస నైట్ స్టే పాయింట్ వద్ద సీఎం జగన్ సమక్షంలో ప్రతిపక్షాలకు సంబంధించిన కొందరు నేతలు తమ అనుచరగణంతో సహా వైఎస్సార్‌సీపీలో చేరారు. వీళ్లలో పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మాజీ జడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు, అలాగే పార్వతీపురం నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణిలు ప్రముఖంగా ఉన్నారు. పలాస నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, ఆమె కుమార్తె శిరీషలు వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గం భారతీయ జనతాపార్టీకి చెందిన మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహనరావు, ఆయన కుమారుడు పెద్దింటి రామస్వామినాయుడు జాఖీఅఖ కండువా కప్పుకున్నారు. ఎచ్చర్ల నియోజకవర్గం రణస్థలం ఎంపీటీసీ మజ్జి గౌరి, టీడీపీ ఉపాధ్యక్షుడు మజ్జి రమేష్, మాజీ ఎంపీపీ గొర్లి విజయకుమార్, సీనియర్ నేత రామారావులు వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ వాళ్లకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు తాము సిద్ధం అని ప్రకటించారు.

## వైఎస్‌ను తిట్టిన బొత్స పితృసమానులా

### జగన్‌కు ఉరిశిక్ష వేయాలన్న బొత్స మాటలు మరిచారా
### ఇప్పుడు కేబినేట్‌లో ఉన్న వారంతా వ్యతిరేకులే
### హామీలను అమలు చేయకుండా మభ్య పెట్టిన జగన్
### రేపల్లె సభలో జగన్‌పై షర్మిల ఘాటు విమర్శలు



గుంటూరు,ఏప్రిల్24: వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, విజయమ్మను గతంలో తిట్టిన బొత్స సత్యనారాయణ ఇప్పుడు తండ్రి సమానులని జగన్ అనడంపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వార్త పేపర్లో చూశాక తనకు బాధ కలిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేప్లలె నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాసభ నిర్వహించారు. ఈ సభలో జగన్ పై విమర్శలు గుప్పించారు. విజయనగరంలో నిర్వహించిన బస్సుయాత్ర సభలో జగన్ బొత్సను ఓటర్లకు పరిచయం చేస్తూ.. తన తండ్రి లాంటి వాడన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న బొత్స సత్యనారాయణ జగన్ తో పాటు విజయమ్మ, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కూడా విమర్శించారు. తర్వాత వైసీపీలో చేరారు. ఆ మాటల్ని ఇప్పుడు గుర్తు చేసిన షర్మిల జగన్ పై విమర్శలు గుప్పించారు. ఇదే బొత్స సత్యనారాయణ రాజశేఖర్ రెడ్డిని తాగుబోతు అని తిట్టారు.. ఇదే బొత్స సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డికి ఉరి శిక్ష వేయాలని కూడా అన్నారు. ఆఖరికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భార్య విజయమ్మను కూడా బొత్స అనేక మాటలు అన్నారన్నారు. అలాంటి బొత్స . . ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి నాన్నలాంటి వారయ్యారని మండిపడ్డారు. ఒక్క బొత్స మాత్రమే కాదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ఆర్ ను అభిమానించే వారే లేరన్నారు. వైఎస్ పై అభిమానం ఉన్న వాళ్లు.. ఆయనను గౌరవించేవారు కేబినెట్ లో లేరన్నారు. మంత్రులు అందరూ రాజశేఖర్ రెడ్డిని తిట్టిన వాళ్లేనన్నారు. వైఎస్ ను తిట్టిన వాళ్లే మంత్రులుగా ఉన్నారన్నారు. జగన్ కోసం పని చేసిన వాళ్లు ఆయనకు ఏమీ కారని.. కానీ బొత్స లాంటి వాళ్లు మాత్రం తండి సమానులయ్యారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వారు.. గొడ్డలి పోట్లకు గురైన వారు ఆయనకు ఏమీ కావడం లేదన్నారు. అసలు వైఎస్ఆర్ అనే పేరులోనే వైఎస్ఆర్ లేదన్నారు. వై అంటే సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. మరి వైఎస్ఆర్‌లో వైఎస్ఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్‌ను తిట్టిన వాళ్ళకే జగన్ పెద్దపీట వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందరూ తండ్రులు,అక్కలు,చెల్లెల్లు అంటూ సెటైర్ విసిరారు.

# కేంద్రం సాయం అందించినా అభివృద్ధి శూన్యం

### పోలవరం కూడా పూర్తి చేయలేని జగన్ సర్కార్
### మత ఆధారిత గణనతో సాయుధ బలగాల్లో చిచ్చు
### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు



విశాఖపట్నం,ఏప్రిల్24: ఏపీ అభివృద్ధికి అన్ని రకాలుగా కేంద్రం సహకరిస్తుంటే ఇక్కడ అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం మాత్రం లెక్కకు మించి అప్పులు చేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. అప్పుల కారణంగా అబివృద్ధి నిలిచిపోయిందన్నారు. విశాఖలో మేధావులతో జరిగిన సమావేశంలో ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి భరత్, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కూడా వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. వైకాపా ప్రభుత్వం మొత్తం రూ. 13.50లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల రుణభారం మోపింది. ఖాజానా ఖాళీ చేసి పన్నుల భారం ప్రజల మీద వేసింది. రాష్ట్రాన్ని, విశాఖను డ్రగ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా మార్చిందని మండిపడ్డారు. ల్యాండ్, హ్యూమన్ ట్రాఫికింగ్, మైనింగ్ మాఫియాలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వం అవినీతి ఆరోపణలతో పూర్తిగా కూరుకుపోయింది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అభివృద్ధికి భరోసా కల్పిస్తుంది. కాంగ్రెస్ విస్మరించిన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చి తెలుగువారిపై ఉన్న గౌరవాన్ని ఎన్డీయే ప్రభుత్వం చాటి చెప్పింది. వచ్చే ఐదేళ్లలో దేశంలో జమిలి ఎన్నికలకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతాంఅని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇకపోతే కాంగ్రెస్ ఐడియాగా చెబుతున్న 'సంపద పునఃపంపిణీ' వివాదం వేడెక్కుతున్న తరుణంలో ఆ పార్టీపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరో బాంబు వేశారు. 'మతఆధారిత జనగణన'కు సిఫారసు చేయడం ద్వారా దేశ సాయుధ బలగాల్లో చీలికకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించాయని విశాఖపట్నంలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచార్ కమిటీ సాయుధ బలగాల్లో మత ఆధారిత జనగణనకు 2006లో సిఫారసు చేసింది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలిస్తే మతపరంగా మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో సంకేతాలిచ్చింది. రెలిజియస్ మైనారిటీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, సాయుధ బలగాల్లో మతఆధారిత కులగణన కూడా చేపడితే దేశ ఐక్యత, సమగ్రతకు ఎంతమాత్రం మంచిది కాదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ తనకు సమార్ కమిటీ నివేదికను గుర్తుతెచ్చి ఆవేదనను కలిగించిందని అన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను రాజ్‌నాథ్ సింగ్ తప్పుపడుతూ, దొడ్డిదారిన మతఆధారిత రిజర్వేషన్లు తెచ్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బహిర్గతం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలు సమాజాన్ని విడగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. ఇదే పార్టీ మతం పేరుతో దేశాన్ని విభజించిందని, అసలు బుజ్జగింపు రాజకీయాలనేవి ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉన్నాయని రాజ్‌నాథ్ ధ్వజమెత్తారు. గతంలోని అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో పాలన సాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా 'కమ్యూనిటీ లేబొరేటరీ'ని ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ కోసం ఐదుసార్లు ప్రయత్నాలు చేసిందని, అయితా వారి ఎజెండా ముందుకు సాగకుండా సుప్రీంకోర్టు, ఈ దేశంలోని చట్టాలు నిలువరించాయని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

## 'ఏపీలో వైసీపీ అధికారంలోకి రాబోతుంది'.. సజ్జల రామకృష్ణా రెడ్డి కామెంట్స్..



వైసీపీ అధికారంలోకి రాబోతుందన్నారు వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2014లో ఇదే కూటమి జతకట్టిందని గుర్తు చేశారు. కాపు సామాజిక వర్గం ఓట్లను గంపగుత్తగా చంద్రబాబుకు వేయించాలని పవన్ కళ్యాణ్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు కోసమే పవన్ తాపత్రయపడుతున్నారని చురకలంటించారు. జనసేనకు ఇచ్చింది 21 సీట్లే అని గుర్తు చేశారు. జనసేన, బీజేపీ కూటమిలో అందరూ చంద్రబాబు మనుషులే అని విమర్శించారు. ఎదుటివారిపై నిందలు వేయడం చంద్రబాబుకు అలవాటన్నారు. చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2014లో ఇదే కూటమిపేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. చంద్రబాబు, పవన్ లకు వైఎస్ఆర్సీపీ విజయం ఖాయం అని తెలిసి ఫ్రస్టేషన్ మొదలైందని సెటైర్లు వేశారు. రాజకీయాల్లో విమర్శలు ఎన్నైనా చేయవచ్చని.. అయితే వాటికి ఆధారాలు చూపించాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందెవరని నిలదీశారు. అప్పుడు చంద్రబాబు ప్రజలను నమ్మించి ఎలా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 2024లో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రాబోతుందని వారికి కోపం అన్నారు. చంద్రబాబు నాటకంలో పవన్ కళ్యాణ్ ది చిన్న పాత్రేనని చెప్పారు. సీఎం జగన్ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశారని చెప్పారు.

## వైకాపా ప్రలోభాలకు దూరంగా ఉండండి

### ప్రచారంలో పురందేశ్వరి పిలుపు

రాజమండ్రి,ఏప్రిల్24 : అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. బుధవారం గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి పూరందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఆగ్రహించారు. దళిత యువకులకు మృతికి కారణమైన హోం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలన్నారు. ప్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హోంమంత్రి కారణ మయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు. మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలని పురందేశ్వరి వినతి చేశారు. కాగా.. పురందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా జిల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భారీగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 25-04-2024

## ఎవడి డప్పు వాడే కొట్టుకుంటే

గబ్బర్ సింగ్ సినిమాలో ఓ పాటకు ముందు ఎవడి డప్పు వాడు కొట్టండి అని హీరో అన్నట్టు నేడు వస్తున్న కొన్ని సర్వే సంస్థల తీరు అలాగే ఉంది. ఎగ్జిట్ పోల్ సర్వేలంటూ ఈ మధ్య పుట్టగొడుగుల్లా కొన్ని సంస్థలు పుట్టుకొస్తున్నాయి. లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు చెప్పడంలో ఘనాపాటీలు ఈ ఫేక్ సర్వే రాయుళ్లు. సాధారణంగా ఎన్నికల సమయంలో ఏ పార్టీ గెలవబోతోందనే ఉత్సాహం ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఆ ఉత్సాహాన్ని కొన్ని సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ఓ సర్వే సంస్థ ఫలానా పార్టీకి ఇంత మెజారిటీ వస్తుంది అని చెబుతుంది. మరో సర్వే సంస్థ వేరే పార్టీకి ఈసారి అధికారం తథ్యం అంటుంది. ఇప్పుడు ఇదే ట్రెండ్ దేశమంతటా నడుస్తోంది. సరిగ్గా జనం నాడి పట్టుకుని చేసే సర్వే సంస్థలు వేళ్ల మీద లెక్కపెట్టేవిగా ఉంటే, ఫేక్ సర్వే రిపోర్టులు ఇచ్చే సంస్థలు కోకొల్లలుగా ఉంటున్నాయి. ఏ సర్వే ఎలాంటిది ఎవరికి ఫేవర్ అన్నది కూడా కాస్త రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి ఇట్టే అర్థం అయిపోతుంది.గత రెండు ఎన్నికల నుంచి మార్కెట్‌లో సదరు సర్వేశ్వరులు దిగిపోయారు. రాజకీయ వ్యాపారానికి మించి సరిసాటి ఏదీ లేదని భావించి ఎక్కడ ఎన్నికలు జరిగినా వచ్చి వాలిపోతున్నారు. వారు చేస్తున్న విధానం ఏమిటి? తీసుకుంటున్న శాంపిల్స్ ఏమిటి? అన్నది కూడా తెలియడం లేదు. కేవలం కాకి లెక్కలు చెబుతూ చిలక జోస్యం చెబుతూ ఏ రాజకీయ పార్టీ గూటికాడ ఆ పాట పాడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఫలితంగా సర్వేలను నమ్ముతున్న రాజకీయ పార్టీలు బొక్క బోర్లా పడుతున్నాయి. కొన్ని పార్టీలు అయితే విపరీతంగా నమ్మేసి అధికారం నుంచి కూడా దిగిపోయి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యం ఉంది. నిజానికి సర్వే వ్యవస్థ అన్నది చాలా ఉపయుక్తమైనది. తప్పులు ఏదైనా జరిగితే సరిదిద్దుకునేందుకు వాడుకోవచ్చు. ప్రజల మూడ్ ఇలా ఉంది అంటే వాటిని సెట్ రైట్ చేసుకుంటూ వెళ్ళేందుకు ఇవి ఉపయోగపడతాయి. కానీ, సర్వేలనే తప్పు దోవ పట్టిస్తూ తమకు అనుకూలంగా చేయించుకుంటూ తమను తాము మభ్యపెట్టుకుంటూ జనాలనూ మభ్యపెడుతూ వదులుతున్న కొన్ని సర్వేల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ అని అంటున్నారుఎవరితో బిజినెస్ రిలేషన్ ఉంటే వారికి అనుకూలంగా సర్వేలు చేసి ఇవ్వడం ఓ అలవాటుగా మారింది. దానివల్ల క్రెడిబిలిటీ ఆయా సంస్థలకే పోతోంది. మరి వాటికి కూడా సిద్ధపడి సర్వేలు చేస్తున్నారు అంటే దాని వెనుక ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అర్థం చేసుకోవాలని అంటున్నారు. సర్వేలు అంటే వెంటనే వచ్చే మాట ఫేక్ అని. జనాల మూడ్ ఏమిటో తెలియదు కానీ, భారీ నెంబర్లు వేసి ఫలానా పార్టీ గెలుస్తుంది అని వన్ సైడెడ్‌గా చెప్పేస్తున్న సర్వే రాయుళ్ళను అంతా చూస్తున్నారు. జాతీయ సంస్థలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. వారికి ఉన్న ప్రయోజనాలు ఏమిటో, ఎవరిని నెత్తిన పెట్టుకుని వస్తున్నారో, జనాల చేత ఎవరిని మోయించాలని చూస్తున్నారో, దాని వెనక వారికి ఉన్న ఇంట్రెస్ట్ ఏమిటి అన్నది అందరికీ తెలుసు. ఇలాంటి ఫేక్ సర్వేలను చూసిన జనాలు మాత్రం అసలు నమ్మడం మానేస్తున్నారు. కేవలం పలుకుబడి డబ్బులకు లొంగిపోయిన ప్రతిష్టాత్మకమైన జాతీయ సంస్థలు కూడా సర్వేలు ఇస్తున్నాయంటే దిగజారుడు పోకడలకు ఇది నిదర్శనం అని అంటున్నారు.నాలుగు నెలల క్రితం తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన అనేక సర్వేలు తప్పని నిరూపించబడ్డాయి. ఇప్పుడు ఏపీలో వస్తున్న సర్వేల తీరుని కూడా జనాలు తమ తీర్పు ద్వారా ఎక్కడో పెడతారు అనే అంటున్నారు. మొత్తానికి సర్వేలకు కాలం చెల్లింది అనే అనుకుంటున్నారు మెజారిటీ జనాలు. దిగజారుడు తీరుతో ఇస్తున్న సర్వేలు వస్తున్న పోకడలు చూసిన విద్యావంతులు కానీ, టీవీలు చూస్తున్న వారు కానీ సోషల్ మీడియాలో చురుకుగా ఉండేవారు కానీ, అసలు నమ్మడం లేదు సరికదా వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. గ్రౌండ్ రియాల్టీస్ అన్నవి అక్కడ ఉన్న ఓటర్లకు తెలుస్తాయి. అభ్యర్థులకు ఎంతో కొంత నాడి అర్థం అవుతుంది. ఇక రాజకీయ పార్టీల అధినేతలు జనాల్లోకి వెళ్తున్నపుడు జనంలో వచ్చే స్పందన వల్ల కొంత అర్థం చేసుకోగలుగుతారు. కానీ వాటిని పక్కన పెట్టి ఎక్కడో కూర్చుని అంకెల గారడీతో ఇచ్చే సర్వేలను నమ్ముకుంటే మాత్రం నిండా మునగడం ఖాయమని అంటున్నారు.

# తిరుమలలో కొత్త ట్యాక్స్...

తిరుపతి, ఏప్రిల్ 24 తిరుమల శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి నిత్యం లక్షలాది మంది భక్తులు వెంకన్న సన్నిధికి వస్తుంటారు. వివిధ రవాణా మార్గాల ద్వారా తిరుపతికి చేరుకున్న భక్తులు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు ట్యాక్సీలను ఆశ్రయిస్తుంటారు. తిరుమల, తిరుపతి లో ట్యాక్సీలు తిరగాలంటే చెలానాలు కట్టక తప్పదని వాహన యజమానులు, డ్రైవర్లు అంటున్నారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఓ పోలీస్ ట్యాక్సీ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కట్టాల్సిన డబ్బులు పెంచుతానని చెబుతున్న వీడియో స్థానికంగా వైరల్ అవుతోంది.తిరుమలకు వచ్చే భక్తులు తమకు తోచిన విధంగా బడ్జెట్ ప్లాన్ చేసుకుని యాత్ర కొనసాగిస్తారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ దిగడం మొదలు ఖర్చు మొదలవుతుంది. కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు అలిపిరి లేదా శ్రీవారి మెట్టు చేరుకోవాలంటే ఆటో, ట్యాక్సీలు అధికంగా వసూలు చేస్తున్నారని భక్తులు చెబుతున్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి కి షేర్ ఆటోలు ఉంటాయి. రూ.20 ఒక్కరికి చెల్లించి ప్రయాణం చేయవచ్చు. సింగల్ ఆటో తీసుకుంటే రూ.100 చెల్లించవచ్చు కాని ఆటో వాళ్లు అంతకు మించి వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఇక శ్రీవారి మెట్టు కు అయితే టీటీడీ ఉచిత ఒస్సులు ఉన్నాయి. ఇవి కాకుండా బస్టాండ్ నుంచి శ్రీనివాసమంగాపురం వరకు బస్సులు అక్కడి నుంచి రూ.30 చెల్లించి ఆటో ద్వారా శ్రీవారి మెట్టు కు వెళ్లొచ్చు. కానీ తిరుపతి నుంచి రూ.300 పైగా వాహనదారులు వసూలు చేస్తున్నారు. తాము సైతం అధికారులకు కమిషన్ చెల్లించుకోవాల్సి ఉందని, అందుకే ఎక్కువ మొత్తం తీసుకుంటున్న పరిస్థితి నెలకొంది.తిరుమల తిరుపతి మధ్య రెగ్యూలర్ గా ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. భక్తులు ఆర్టీసీ బస్సుల కంటే ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం చేయవచ్చు, తిరుమలలో తాము వెళ్ళే ప్రాంతానికి నేరుగా చేరుకోవచ్చని ఆలోచనతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రైవేటు ట్యాక్సీ నడిపేవారు వెంకన్న దర్శనానికి వచ్చే వారి వద్ద నుంచి ఇష్టానుసారం వసూలు చేస్తున్నారని కొందరు వాపోయారు. ఒక భక్తుడికి రూ.200 పైగా వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇక రద్దీ ఎక్కువగా ఉంటే మాత్రం ఆ ధర ఎంత పెంచినా ఆశ్చర్యం లేదు.తిరుమలకు వచ్చే యాత్రికుల తిరుమలలోని స్థానిక ప్రదేశాలను సందర్శించడానికి ఆసక్తి చూపిస్తారు. ఇదే అదునుగా చేసుకుని ట్యాక్సీవాలాలు, ఆటోవాలాలు సామార్థ్యాన్ని మించి ఎక్కించుకుని వెళ్తుంటారు. ఆయా మార్గాలలో ఉండే కొందరు సెక్యూరిటీ సిబ్బందికి ఎంతో కొంత నగదు ఇచ్చి వెళ్ళిపోతుంటారు. ఆ ప్రాంతాలకు ఆర్టీసీ అప్ అండ్ డౌన్ టికెట్ సౌకర్యం కల్పిస్తున్న విషయం భక్తులకు తెలియనీయకుండా ప్రైవేట్ ట్యాక్సీల వారు ప్యాకేజీలు పేరుతో సామాన్యుల నుంచి పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారు.తిరుమల, తిరుపతి మధ్య సుమారు 1000 పైగా ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. ట్యాక్సీ స్టాండ్ల నుంచి పోలీసులు కమిషన్లు తీసుకుంటారని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. పోలీసులకు కమిషన్లకు పాటు వారు అడిగినప్పుడు పికప్ లు డ్రాప్ లు చేయకపోతే వారికి చెలానాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పిన పనులు చేయకుండా తిరిగి ప్రశ్నిస్తే ఏ తప్పు లేకపోయిన ఏదో ఒక కారణంతో చలానాలు వేస్తున్నారని ఆరోపణలున్నాయి. లేకపోతే రెండు ఘాట్ రోడ్డుల్లో నిర్ణయించిన సమయం కంటే త్వరగా వచ్చారని ఘాట్ రోడ్డులో వాహనాలను అనుమతించరని చెబుతున్నారు.వేసవిలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న తరుణంలో అయిన టీటీడీ, పోలీసులు తిరుమల – తిరుపతి, స్థానికాలయాలు, తిరుపతిలో సైతం ధరలను నియంత్రించీ వాటిని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ట్యాక్సీవాలాలు కోరుతున్నారు. నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేసే అవకాశం కల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అసహనం... అనుమానం

విజయవాడ, ఏప్రిల్ 24 తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూటమి ఏర్పడాలని ఎంతగానో అభిలషించారు. ఆయన ఎన్నికలకు ముందు నుంచి బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఒకరకంగా పెద్ద యుద్ధమే చేశారనుకోవాలి. నిజంగా చెప్పాలంటే 2019 ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే మోదీ సర్కార్ కు మద్దతు ప్రకటించారు. తనకు, మోదీకి వ్యక్తిగత విభేదాలు లేవని, కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాను బీజేపీని నాడు విభేదించానని చెప్పుకొచ్చారు. మరోవైపు జనసేనతో సయోధ్యతో వెళుతూనే మూడు పార్టీలూ కలిస్తే తమకు ఎదురు ఉండదని భావించారు. అందుకు ఆయన వేసుకున్న ప్లాన్ ఫలించింది. జనసేనాని సహకారంతో కావచ్చు.. బీజేపీ సొంత అవసరాల కోసం చంద్రబాబు తో జత కట్టి ఉండవచ్చుక. కానీ చంద్రబాబు ఆశించిన స్థాయిలో మిత్రపక్షమైన బీజేపీ ఎన్నికలలో సహకరించడం లేదని ఆయన కొంత అసహనంగా ఉన్నారని చెబుతున్నారు.బీజేపీతో పొత్తుకు చంద్రబాబు ప్రయత్నించారంటే 2014 కాంబినేషన్ కోసం కానే కాదు. అప్పటి మోదీ చరిష్మాకు, నేడు బీజేపీ పట్ల ఏపీ ప్రజల్లో ఉన్న అభిప్రాయం చూస్తే ఆ పార్టీతో పొత్తుతో కొన్ని ఓట్లను కోల్పోవాల్సి ఉంటుంది. ప్రధానంగా ముస్లిం మైనారిటీ ఓట్లు మాత్రమే కాకుండా ఎస్సీ ఓటర్ల నుంచి కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు తెలియనిది కాదు. బీజేపీకి ఏపీలో నోటా కంటే తక్కువ ఓట్ల శాతం కూడా ఉందని తెలుసు. కానీ కమలం పార్టీతో కాలు దువ్వడం కంటే స్నేహంగా ఉండటానికి ప్రధాన కారణం ఎలక్షనీరంగ్ కోసమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గత ఎన్నికల్లో కనీసం పార్టీకి విరాళం ఇచ్చేందుకు కూడా పారిశ్రామికవేత్తలు భయపడ్డారంటే దానికి కేంద్రంలో ఉన్న బీజేపీని చూసేనని అందరికీ తెలిసిందే. అప్పటికీ కొందరు గుప్తంగా విరాళాలిచ్చినా డబ్బులు ఖర్చు చేయడానికి కూడా టీడీపీ నాటి ఎన్నికలలో అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఈసారి అలాంటి పరిస్థితి తమకు ఉండకూడదన్నది ఒకటి కాగా, రెండోది ఆర్థికంగా బలవంతుడైన జగన్ ను నిలువరించడానికి కేంద్ర సాయం అవసరమని అభిప్రాయపడటమే. జగన్ పార్టీని డబ్బులు పంచకుండా చేయగలిగితే ఈ ఎన్నికల్లో యాభై శాతం తాము గెలిచినట్లేనని భావించి బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆపార్టీ నేతలు కూడా ఆఫ్ ది రికార్డుగా దానికి అంగీకరిస్తారు. అటు జగన్ ను నిలువరించడంతో పాటు తమకు ఎలక్షనీరింగ్ లో సాయంగా ఉంటారనే కష్టపడి కమలంతో దోస్తీ కట్టారన్నది అందరికీ తెలిసిన విషయమే. కానీ పొత్తులో పది అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంటు స్థానాలను తీసుకున్న బీజేపీ ఎలక్షనీరింగ్ విషయంలో మాత్రం కూటమికి ఉపయోగపడేలా చర్యలు తీ?తీసుకోకపోవడంపై కొంత అసంతృప్తి నెలకొంది. ంకేంద్ర ఎన్నికల కమిషన్ కు తాము ఫిర్యాదు చేసినా చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని కానీ, డీజీపీగా రాజేంద్రనాథ్ రెడ్డిని పక్కనపెట్టకపోవడాన్ని చంద్రబాబు ఒకింత అసహనంతో ఉన్నారట. తాము ఫిర్యాదుచేసినా ఎన్నికల కమిషన్ పట్టించుకోవడం లేదని, ఈ విషయంలో బీజేపీ నుంచి సహకారం కూడా తమకు అందడం లేదని ఆయన ముఖ్యనేతల వద్ద వ్యాఖ్యానించారట. దీంతో పాటు మోదీ మొదటి సభలో జగన్ ను నేరుగా విమర్శించకపోవడం, ఎన్నికలకు ఇంకా కేవలం ఇరవై రోజులే ఉన్నా మోదీ, అమిత్ షా వంటి నేతలు రాష్ట్రానికి వచ్చి ప్రచారం చేయకపోవడంపై కూడా ఒకింత అసహానికి చంద్రబాబు గురవుతున్నారని చెబుతున్నారు. తాము ఎన్ని సార్లు రాష్ట్రానికి రావాలని మోదీకి, అమిత్ షాకు ఆహ్వానం పంపినా ఇంతవరకూ డేట్స్ ఖరారు చేయకపోవడాన్ని కూడా ఆయన తప్పుపడుతున్నారట. కానీ పొత్తు కుదిరింది. ఇక ముందుకు వెళ్లాల్సిందే. కమలంతో పొత్తుతో ఏదో ఊహించుకుంటే..జరుగుతున్నది మాత్రం? జగన్ పార్టీకి లోపాయికారీగా సహకరిస్తుందన్న అనుమానాలు మాత్రం టీడీపీ నేతల్లో ఉన్నాయి.

# చిత్తూరులో సై అంటే సై

తిరుపతి, ఏప్రిల్ 24 చిత్తూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. కూటమికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులంతా ఒకవైపు, ప్రజాసేవే పరమావధిగా భావించిన మరో నేత ఒకవైపు పోటీ చేస్తుండడంతో ఇక్కడ పరిస్థితి రంజుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లాలోనే కాకుండా పక్క జిల్లాల నేతలకు సైతం చిత్తూరు రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా తయారయ్యాయి.చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఎం.సీ.విజయానంద రెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా గురజాల జగన్మోహన్ పోటీ చేస్తున్నారు. అయితే కూటమి అభ్యర్థికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మరో మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ, విజయ సహకార డైరీ చైర్మన్ దొరబాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గీర్వాణి, ఆమె భర్త చంద్ర ప్రకాష్, చిత్తూరు మాజీ మేయర్ కటారి హేమలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలాజీ, చిత్తూరు మాజీ ఎంపీ ఆది కేశవులు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ తదితర హేమాహేమీలంతా తీవ్రంగా కృషి చేస్తున్నారు. వీరంతా ఒక ప్రణాళిక ప్రకారం ఇంటింటి ప్రచారాన్ని చేపడుతూ చిత్తూరు నియోజకవర్గం అంతా కలియ తిరుగుతున్నారు.వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంసీ విజయానంద రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అయితే స్థానిక వైసీపీ నాయకులతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తల బలం ఉండడంతో వారందరితో కలిసి ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా చిత్తూరులో వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డినే టార్గెట్ చేస్తూ ఇంతమంది నాయకులు ఒకటయ్యారా అనే అంశం స్థానికంగా సున్నిత సమస్యగా తయారైంది. ఇదే వైసీపీ అభ్యర్థికి సానుభూతిని కూడా పెంచే పరిస్థితులు కనిపిస్తున్నాయనే విశ్లేషణ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తం అవుతుంది.చిత్తూరు నియోజకవర్గంలో ఇద్దరు బలమైన అభ్యర్థులు తల పడుతుండడంతో సోషల్ మీడియా వేదికగా వారి గెలుపోటములపై చర్చ జరుగుతోంది. ఇరు పార్టీలకు చెందిన సానుభూతిపరులు, అభిమానులు ఆ సోషల్ మీడియాలో బీపీ పెంచుకునే స్థాయిలో విమర్శలు చేసుకోవడం ఆసక్తికరంగా మారింది. కూటమి అభ్యర్థి ఆరవ తరగతి పాసైనట్లు తానే ఎన్నికల అఫిడవిట్ లో అంగీకరించినందున, ఆ విషయం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే దీనిపై ఆ పార్టీ సానుభూతిపరులు వైసీపీ నాయకులపై ప్రతి విమర్శలు చేస్తూ వైరల్ చేసుకుంటున్నారు. తాము గెలిస్తే అది చేస్తాం ఇది చేస్తామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు కూడా చేపడుతున్నారు. అంతటితో ఆగకుండా గెలుపు ఓటములపై కూడా బెట్టింగులు కట్టుకుంటున్నారు. మొత్తానికి పోలింగ్ దగ్గర పడే సమయానికి చిత్తూరు రాజకీయం మరెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# భార్య, భర్తల మధ్య పంచాయితీ...

శ్రీకాకుళం, ఏప్రిల్ 24 శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్కు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన భార్య దువ్వాడ వాణి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని సంచలన ప్రకటన చేశారు. దీంతో ఆయనకు ఇంటి పోరు తప్పేలా లేదనే ప్రచారం సాగింది. తాజాగా వైసీపీ అధిష్టానం సూచనతో ఆమె పోటీ నుంచి తప్పుకొన్నారని సమాచారం. ఈ నెల 22వ తేదీనే నామినేషన్ వేయాల్సి ఉండగా.. దువ్వాడ వాణి వెనక్కు తగ్గారు. ఇంటిపోరుపై దృష్టి పెట్టిన అధిష్టానం రంగంలోకి దిగి దువ్వాడ వాణితో మంతనాలు జరిపి బుజ్జగించినట్లు సమాచారం.కాగా, దువ్వాడ వాణిని గతేడాది మేలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా వైసీపీ అధిష్టానం నియమించింది. అయితే, ఎన్నికలు సమీపిస్తోన్న వేళ సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నియోజకవర్గ ఇంఛార్జీలను మార్చారు. ఈ క్రమంలో దువ్వాడ వాణిని మార్చి దువ్వాడ శ్రీనివాస్ కు టికెట్ కేటాయించారు. ఈ క్రమంలో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దువ్వాడ శ్రీనివాస్ కు పోటీగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని అనుచరులతో చెప్పడంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ నెలకొంది. ఈ క్రమంలో అధిష్టానం కలుగజేసుకుని దువ్వాడ వాణికి నచ్చచెప్పింది. దీంతో ఆమె బరిలో నుంచి తప్పుకున్నారని వైసీపీ వర్గాల సమాచారం. తాజా పరిణామాలతో టెక్కలి వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.అయితే, తనపై దువ్వాడ వాణి పోటీ చేస్తారనే ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. 'దువ్వాడ వాణి నా భార్య.. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా

### జగన్ ఎంట్రీతో ఫుల్ స్టాప్

నామినేషన్ వేసే, పోటీ చేసే అధికారం, హక్కు ఉంది. కాదని చెప్పే అర్హత ఎవరికీ లేదు. ఏం చేస్తాం. కలియుగ ప్రభావం. సొంత అన్నదమ్ములు, కుటుంబం తిరగబడవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. అయితే, ఆమె నామినేషన్ వేయరనే నేను అనుకుంటున్నాను.' అని దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాను రాత్రికి రాత్రే రెడీమేడ్ గా తయారైన నాయకుడిని కాదని.. తనది పాతికేళ్ల రాజకీయ జీవితం అని స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గాన్ని వైసీపీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని.. టీడీపీ నాయకులు ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ఇంటింటికీ సంక్షేమం అందించడం సహా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఈసారి టెక్కలి 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె టెక్కలి నుంచి జెడ్పీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ హయాంలోనూ టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. 2004లో కాంగ్రెస్ తరపున హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. ఆమె భర్త దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసిన ప్రతి ఎన్నికల ప్రచారంలోనూ కీలకపాత్ర పోషించారు. వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు కూడా 1985, 1994, 1996 ఎన్నికల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.

# నాలుగు స్థానాల్లో కుంపట్లు...చల్లారేదెలా...

విజయవాడ, ఏప్రిల్ 24 కూటమిలో ట్రబుల్స్ కొనసాగుతున్నాయి. నాలుగు స్థానాల్లో గొడవలు ఇంకా చల్లారలేదు. మరోవైపు కూటమి పార్టీలను రెబల్స్ గుబుల్ వెంటాడుతోంది. కావలిలో టీడీపీ రెబల్, గన్నవరంలో బీజేపీ రెబల్.. ఆయా పార్టీల గుండెల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. ఇక బీజేపీలో కూడా అనపర్తి టపాసులు పేలుతున్నాయి. టీడీపీ నుంచి నేతను దిగుమతి చేసుకుని అభ్యర్థిగా నిలబెడితే? కేడర్ ఆత్మస్థైర్యం దెబ్బతినదా అని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఇక చిత్తూరులో శ్రీనాథ్ రెడ్డి దంపతులు వైసీపీలోకి వెళ్లనుండడం.. టీడీపీని దెబ్బ తీస్తుందంటున్నారు.టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో ఇంకా చిచ్చు రగులుతూనే ఉంది. అటు రెబల్స్ బెడదతో పాటు ఇటు సీట్ల పంచాయితీ ఇంకా కాక రేపుతూనే ఉంది. ఇక నెల్లూరు జిల్లా కావలిలో రెబల్ అభ్యర్థి, టీడీపీ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ తనకు టికెట్ ఇస్తానని చెప్పి చివరి నిమిషంలో మోసం చేసిందని మండిపడ్డారు టీడీపీ రెబల్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్. కావలి నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఉందన్నారు. అందుకే భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశానన్నారు పసుపులేటి.మరోవైపు ఏపీ బీజేపీలో అనపర్తి చిచ్చు రాజుకుంది. టీడీపీ నేత నల్లమిల్లిని చేర్చుకోవాలనే నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ నేత బీజేపీ తరపున పోటీచేస్తే, కేడర్ ఆత్మస్థైర్యం కోల్పోతారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు చెప్పారని నల్లమిల్లికి బీజేపీ టికెట్ ఇస్తే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతామంటూ పోస్టులు పెడుతున్నారు కాషాయ నేతలు. ఈ అంశంలో ఏపీ బీజేపీ నాయకత్వాన్ని కూడా ఐవైఆర్ కృష్ణారావు, లక్ష్మీపతి రాజా ప్రశ్నించారు. ఇలాగైతే రాష్ట్రంలో బీజేపీ ఉనికే ప్రశ్నార్ధకమవుతుందని లక్ష్మీపతిరాజా అంటే, ఏపీ బీజేపీ దశ దిశ లేకుండా సాగుతోందన్నారు ఐవైఆర్..ఇక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి అమర్ నాథ్ సోదరుడు శ్రీనాథ్ రెడ్డి, అనీషా రెడ్డి..ఈ నెల 25న సీఎం జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకోనున్నారు. 2019 ఎన్నికల్లో పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డిపై టీడీపీ అభ్యర్థిగా పోటీచేశారు అనీషారెడ్డి. మదనపల్లిలో శ్రీనాథ్‌రెడ్డి దంపతులతో పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి సమావేశమయ్యారు. శ్రీనాథ్‌రెడ్డి దంపతుల రాకతో పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లో టీడీపీపై ప్రతికూల ప్రభావం పడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఇక టీడీపీ పోటీ చేస్తున్న గన్నవరంలో బీజేపీ రెబల్ అభ్యర్థిగా కొర్రపోలు శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్డీఏ కూటమి అని చెప్పి బీజేపీ నేతలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకనే తాను గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు.

# రంగంలోకి ఎలక్షన్ సిబ్బంది...

గుంటూరు, ఏప్రిల్ 24, లోక్‌సభ ఎన్నికల వేళ.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా బలగాలను మోహరిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే విడతలవారీగా భద్రతా సిబ్బందిని ఏపీ, తెలంగాణకు పంపిస్తోంది. తెలంగాణలో భారీగా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ దళాలను మోహరించారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న దాదాపు 60వేల మంది పోలీసులకు తోడు 150–160 కంపెనీల కేంద్ర బలగాలు విధుల్లో పాల్గొననున్నాయి. అస్సాం రైఫిల్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ బలగాలతో బందోబస్తు పెడుతున్నారు.ఒక్కో కంపెనీలో 70 నుంచి 80 మంది సిబ్బంది ఉంటారు. కేంద్రం నుంచి దాదాపు 60 కంపెనీల బలగాలు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బందిని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ యూనిట్లకు పంపించారు. యూనిట్ల వారీగా ఏర్పాటు చేసిన అంతర్గత చెక్‌పోస్టులతో పాటు సరిహద్దు చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు కొనసాగుతున్నాయి. మరో 100 కంపెనీల బలగాలను పంపించాలని కేంద్రానికి అధికారులు లేఖ రాశారు. రెండు, మూడో విడత ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత మే నెల మొదటివారంలో మరిన్ని బలగాలు తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బలగాలను ఎక్కువగా మోహరించే అవకాశముంది. గతంతో పోల్చితే రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం పెద్దగా లేకపోయినా.. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కొనసాగుతోన్న ఉద్రిక్త పరిస్థితులతో నిఘా పెంచారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లో గ్రేహౌండ్స్ కూంబింగ్ కొనసాగుతోంది. మే నెల మొదటి వారంలో వచ్చే కేంద్ర బలగాల్లో ఎక్కువ మందిని సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరించనున్నారు.ఏపీలో ఎన్నికల బందోబస్తుకు పటిష్ఠమైన బందోబస్తు పెడుతున్నారు. అసెంబ్లీతో, ఎంపీ ఎన్నికలు జరుగుతుండటంతో టైట్ సెక్యూరిటీ పెడుతున్నారు. లక్షా 14 వేల మంది సివిల్ పోలీసులతో పాటు.. 58 కంపెనీల పారామిలటరీ బలగాలు, 465 కంపెనీల సాయుధ బలగాలు అవసరమని ఏపీ ఎన్నికల అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే వందకుపైగా కంపెనీల బలగాలు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మరో వారం రోజుల్లో పూర్తిస్థాయి భద్రతా సిబ్బందిని గ్రౌండ్‌లోకి దించే అవకాశం ఉంది.

# ప్రొద్దుటూరులో గురువు వర్సెస్ శిష్యులు

కడప, ఏప్రిల్ 24, వారిద్దరూ గురు శిష్యులు.. ఒకరు పాతికేళ్లు ఎమ్మెల్యేగా పనిచేస్తే.. మరొకరు గత పదేళ్లుగా ఎదురులేని నేతగా వెలుగొందుతున్నారు. అర్ధ, అంగబలాల్లో ఒకరికొకరు తీసిపోని ఆ ఇద్దరు ఇప్పుడు ఢీ అంటే ఢీ అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా.. అధికార వైసీపీ అడ్డా కడప జిల్లాలో రాజకీయం మంచి కాకమీద కనిపిస్తోంది. గత రెండు ఎన్నికల్లో జిల్లాలో వైసీపీదే ఆధిపత్యం. ఐతే ఈసారి వైసీపీ స్పీడ్‌కు బ్రేకులు వేయాలనుకుంటోంది టీడీపీ. ముఖ్యంగా పసుపుదళానికి గట్టి పట్టున్న ప్రొద్దుటూరుపై భారీ ఆశలు పెట్టుకుంటోంది. గత రెండుసార్లు తిరుగులేని విజయం సాధించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి చెక్ చెప్పేలా.. ఆయన రాజకీయ గురువు నంద్యాల వరదరాజులరెడ్డిని బరిలోకి దింపింది టీడీపీ. వరుస విజయాలతో జోరుమీదున్న ఎమ్మెల్యే రాచమల్లును 80 ఏళ్ల వరదరాజులురెడ్డి ఎలా ఎదుర్కొంటారనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. గత ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని చెబుతున్న ఎమ్మెల్యేకు పార్టీలో అంతర్గత సమస్యలే సవాల్ విసురుతున్నాయి. పార్టీలో చాలా మంది ద్వితీయశ్రేణి నేతలతో ఎమ్మెల్యేకు భేదాభిప్రాయాలు ఉండటం వల్ల పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. కానీ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనన్ని కార్యక్రమాలు చేశానని చెబుతున్న ఎమ్మెల్యే మరోసారి వైసీపీ జెండా ఎగరేస్తాననే ధీమాగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తన విజయంపై ఎమ్మెల్యే ధీమాగా ఉన్నా.. అసమ్మతి, గ్రూపు రాజకీయం ఎలాంటి ప్రభావం చూపుతాయోననే టెన్షన్ వైసీపీలో కనిపిస్తోంది. ఇదేసమయంలో ప్రతిపక్ష టీడీపీలో కూడా మూడు వర్గాలు.. ఆరు గ్రూపులు ఉండటంతో ప్రొద్దుటూరులో విజయం నల్లేరుపై నడకేనని భావిస్తోంది వైసీపీ. వాస్తవానికి టీడీపీ అభ్యర్థిగా వరదరాజులురెడ్డిని ప్రకటించడంతోనే నేతలకు షాక్ ఇచ్చింది టీడీపీ అధిష్టానం. ఎమ్మెల్యే రాచమల్లు స్పీడ్‌కు బ్రేక్‌లు వేయాలంటే సీనియర్ నేత వరదరాజులురెడ్డి వంటి అనుభవశీలి ఉండాలని భావించారు టీడీపీ అధినేత చంద్రబాబు. ఐతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండిపోయారు వరదరాజులురెడ్డి. గత ఐదేళ్లుగా నియోజకవర్గ కార్యక్రమాలను ముందుండి నడిపించారు డాక్టర్ ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి. ఎమ్మెల్యేకు దీటుగా వ్యవహరించి పార్టీలో నూతన జవసత్వాలు నింపారు. ఈఎన్నికల్లో ఆయనకే టికెట్ అన్న ప్రచారం జరిగింది. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేశ్ సైతం ప్రవీణ్‌కే టికెట్ అన్న సంకేతాలు పంపారు. కానీ, ఏమైందో ఏమో కానీ, అధినేత చంద్రబాబు? ఎవరూ ఊహించని విధంగా వరదరాజులురెడ్డికి టికెట్ ఇచ్చి అందరికీ షాక్ ఇచ్చారు. ఉమ్మడి కడప జిల్లాలో మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డికి సమకాలీనుడిగా చెప్పే నంద్యాల వరదరాజులురెడ్డి తొలిసారిగా 1985లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలుత టీడీపీ నుంచి శాసనసభలో అడుగుపెట్టిన వరదరాజులురెడ్డి 1989 ఎన్నికల నాటికి కాంగ్రెస్ గూటికి చేరారు. రాష్ట్ర విభజన జరిగేంతవరకు కాంగ్రెస్‌లోనే ఉన్నారు. 1985 నుంచి 2004 వరకు వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వరదరాజులురెడ్డి 2009 ఎన్నికల్లో తొలిసారి ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మల్లెల లింగారెడ్డి గెలిచారు. ఇక 2014లో టీడీపీ తరఫున పోటీ చేసిన వరదరాజులురెడ్డి.. సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లు చేతిలో రెండోసారి ఓడిపోయారు. గత ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఇవ్వకపోవడంతో కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. కానీ, ఈ మధ్యే పార్టీలో తిరిగి యాక్టివ్ అయ్యారు వరదరాజులురెడ్డి. ఆయన వయసు రీత్యా ఈసారి పోటీ చేసేది లేదనే ప్రచారం కూడా విస్తృతంగా జరిగింది. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ టికెట్ దక్కించుకుని తన రాజకీయ చాణక్యం ఎలా ఉంటుందో చూపించారు వరదరాజులురెడ్డి. ఈ సారి ప్రొద్దుటూరులో కచ్చితంగా గెలుస్తానని ధీమా ప్రదర్శిస్తున్నారు వరదరాజులురెడ్డి. సుమారు రెండు లక్షల ఓటర్లు ఉన్న ప్రొద్దుటూరులో మున్సిపాలిటీలోనే లక్షా 60 వేల ఓట్లు ఉన్నాయి. పట్టణ ఓటర్ల తీర్పే ఎన్నికల్లో కీలకంగా చెబుతున్నారు. గత రెండు ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన ఓటర్లు.. ఈ సారి ఎవరికి జైకొడతారనేది ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లును వ్యతిరేకిస్తూ కొందరు కౌన్సిలర్లు పార్టీని వీడటం వల్ల ఎలాంటి ప్రభావం ఉంటుందనే లెక్కలు వేసుకుంటోంది వైసీపీ. ఇదే సమయంలో టీడీపీలో పరిస్థితులు కూడా సానుకూలంగా లేకపోవడంతో ఇద్దరు అభ్యర్థులు సొంత పార్టీలోనే ఎదురీదే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ఇదే చివరి చాన్స్ అనే ప్రచారం చేస్తూ సానుభూతి ఓట్లు పొందేలా స్కెచ్ వేస్తున్నారు.

## 1000 కోట్ల ఆదాయం...1000 కోట్ల బంగారం

తిరుమల, ఏప్రిల్ 24, తిరుమల శ్రీనివాసుని సన్నిధి నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా వెలిగిపోతూ ఉంటుంది. వివిధ రాష్ట్రాల నుంచి స్వామివారి దర్శనం కోసం లక్షలాదిగా జనం తరలి వస్తుంటారు. భక్తి శ్రద్ధలతో వేంకటేశుని ఆరాధన చేస్తారు. దీంతో నిత్యం గోవింద నామ స్మరణంతో తిరుమల గిరులు మార్మోగుతుంటాయి. తిరుమల వెళ్లిన భక్తులు స్వామివారికి విలువైన కానుకలు సమర్పిస్తుంటారు. వందలాది ఏళ్లుగా ఏడుకొండల స్వామికి వివిధ రూపాలలో కానుకలు సమర్పించే భక్తుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూ వస్తోంది. అలాగే శ్రీనివాసుడి ఆదాయం కూడా పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా శ్రీవారి హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. తిరుపతి దేవస్థానం హుండీలో కాసుల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 2023-24 ఏడాదిలో రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ ఏడాదికి గాను రూ.1,161కోట్లు నగదు, 1,031 కేజీల బంగారం శ్రీవారి హుండీ ద్వారా వచ్చినట్లు సమాచారం. టీటీడీ ఈ మొత్తాన్ని డిపాజిట్ చేసింది. దీంతో దేవస్థాన డిపాజిట్లు మొత్తంగా రూ.18 వేల కోట్లకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ మొత్తానికి ప్రస్తుతం ఏటా లభించే వడ్డీ రూ.1,200 కోట్లు దాటిందట. గత ఐదేళ్ల కాలంలో వడ్డీ బాగా పెరిగినట్టు తెలుస్తోంది. 2018 నాటికి ఏటా లభించే వడ్డీ రూ.750 కోట్లు ఉండగా.. ఇప్పుడు మరో రూ.500 కోట్లు యాడ్ అయి వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1,200 కోట్లకు చేరింది. వేసవి కావడంతో రోజురోజుకు తిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. దీంతో శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. ఫ్రీ దర్శనం కోసం భక్తులు కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండక తప్పడం లేదు. ఈ క్రమంలోనే శ్రీవారి హుండీ ఆదాయం కూడా పెరుగుతూ వస్తోంది. గత కొన్ని నెలలుగా శ్రీవారి హుండీ ఆదాయం ప్రతి నెల 100 కోట్లు దాటుతోంది. కేవలం హుండీ ద్వారా సంవత్సరానికి 1200 కోట్లకు పైగా ఇన్‌కమ్ వస్తోంది. దీనికి దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు ఇచ్చే విలువైన కానుకలు అదనం.

## తమ్మినేని ఫేక్ డిగ్రీ...ప్రచారం



శ్రీకాకుళం, ఏప్రిల్ 24, స్పీకర్ తమ్మినేని సీతారాం డిగ్రీ సర్టిఫికెట్ అంశం మరోసారి బయటకు వచ్చింది. ఆముదాలవలస నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తన అఫిడవిట్ ను సమర్పించారు. అందులో తన విద్యార్హతలను ప్రస్తావించారు. తనది డిగ్రీ డిస్కంటిన్యూగా పేర్కొన్నారు. దీంతో డిగ్రీ సర్టిఫికెట్ సమర్పించి లా అడ్మిషన్ ఎలా చేసుకున్నారన్నది ఇప్పుడు ప్రశ్న. గత కొద్ది రోజులుగా తమ్మినేని డిగ్రీ సర్టిఫికెట్ అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. హైదరాబాదులో ఓలా కాలేజీలో అడ్మిషన్ పొందారు ఆయన. ఇందుకోసం డిగ్రీ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అయితే ఆయన ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్ ఇచ్చారన్న విషయం టిడిపి బయట పెట్టింది. కానీ మరుగున పడిపోయింది. ఇప్పుడు మరోసారి బయటకు వచ్చింది. గత ఎన్నికల్లో వైసీపీ తరపున తమ్మినేని గెలిచారు. అసెంబ్లీ స్పీకర్ గా ఎంపికయ్యారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నా రాజకీయాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. పొలిటికల్ కామెంట్స్ తో తన పదవిని గడిపేశారు. ఈ క్రమంలో ఆయన అధికార పార్టీకి అనుకూలంగా పనిచేశారు. తాను వైసీపీ ఎమ్మెల్యేను అని.. తరువాతే స్పీకర్ అని తేల్చి చెప్పారు. దీంతో రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అయ్యారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓ లా కాలేజీలో తమ్మినేని అడ్మిషన్ పొందారు. అది డిగ్రీ తర్వాత చేసే కోర్స్. ఈ క్రమంలో దూర విద్య ద్వారా డిగ్రీ చేసినట్లు చూపారు. కానీ సంబంధిత డిగ్రీ సర్టిఫికెట్ జారీ చేసిన సంస్థ.. తాము జారీ చేయలేదని స్పష్టం చేసింది. దీంతో ఇది ఫేక్ గా తేలింది. అయితే తమ్మినేని ఫేక్ సర్టిఫికెట్లపై తెలుగుదేశం పార్టీ ఫిర్యాదులు చేసింది. కానీ తెలంగాణలో కెసిఆర్ రూపంలో అనుకూల సర్కారు ఉండడంతో దీనిపై ఎటువంటి విచారణ జరగలేదు. ఈ అంశం మరుగున పడింది. తెలుగుదేశం పార్టీ కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే తాజాగా ఆమదాలవలస వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని.. తన విద్యార్హతను డిగ్రీ డిస్కంటిన్యూగా చూపారు. దీంతో ఈ అంశం మరోసారి బయటకు వచ్చింది. ఇప్పుడు ఇది టిడిపికి ప్రచార అస్త్రం గా మారనుంది. ఒక రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న తమ్మినేని ఈ విధంగా వ్యవహరించడాన్ని తెలుగుదేశం పార్టీ హైలెట్ చేసే అవకాశం కనిపిస్తోంది.

## చిరంజీవి చుట్టూ ఏపీ రాజకీయాలు



విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్) ఒక్క జగన్ తప్ప వేరే నాయకుడిని ఒప్పుకునే స్థితిలో వైసిపి శ్రేణులు లేవు. వారికి నాయకుడంటే జగన్. జగన్ తప్ప మరే ఇతరులు ప్రజలకు మంచి చేయలేదు అన్నది వారి భావన. తమలాగే అందరూ జగన్ను గౌరవించాలి. ఆయనను ఆరాధించాలి. అంతేతప్ప విభేదించకూడదు. అంతకుమించి ఎదిరించకూడదు. తమ ప్రత్యర్థి పార్టీల నేతలతో సైతం కలవకూడదు. ఇది వైసిపి సగటు అభిమాని అభిప్రాయం. అయితే తాజాగా చిరంజీవి ఓ ఇద్దరు సన్నిహిత నేతలను ఆశీర్వదించారు. వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. దీంతో వైసీపీ శ్రేణులు చిరంజీవిని టార్గెట్ చేసుకున్నాయి. పోసాని కృష్ణ మురళి బయటకు వచ్చి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చివరకు సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి అయితే ఎవరు వచ్చినా పర్వాలేదు.. సింహం సింగిల్ గా వస్తుందని.. చిరంజీవిని అవమానించేలా మాట్లాడారు. దీనిపై స్ట్రాంగ్ గా పవన్ రియాక్ట్ అయ్యారు. అయితే గతంలో మూడు రాజధానుల అంశం విషయంలో చిరంజీవి జగన్ నిర్ణయాన్ని స్వాగతించారు. అప్పట్లో చిరంజీవిని ఓన్ చేసుకోవడంలో వైసీపీ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. పవన్ కళ్యాణ్ కు మించి జగన్ ను చిరంజీవి సోదరుడిలా భావిస్తున్నారని ఊరువాడ ప్రచారం చేశారు. చిత్ర పరిశ్రమకు సంబంధించి సమస్యలపై జగన్తో చర్చలు జరిపినప్పుడు రహస్యంగా ఫోటోలను, వీడియోలను చిత్రీకరించి తమకు అనుకూలంగా ప్రచారం చేసుకున్నారు. అయితే ఇప్పుడు అదే చిరంజీవి ఓ ఇద్దరు సన్నిహిత నేతలకు మద్దతు ప్రకటించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే ఇందులో కీలక నేతలు, పోసాని వంటి వారు బయటకు వచ్చి మాట్లాడడం వ్యూహాత్మకమే అని తెలుస్తోంది. మొన్న ఆ మధ్యన టిడిపి నేత పట్టాభి మాదర్చోత్ అనే పదాన్ని జగన్ పై వాడారు. అది రచ్చ రచ్చకు దారితీసింది. తెలుగుదేశం కేంద్ర కార్యాలయం పై దాడి వరకు వచ్చింది. దీని వెనుక దేవినేని అవినాష్ పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించి పైపై కేసుల నమోదుతో పోలీస్ అధికారులు చేతులు దులుపుకున్నారు. అప్పట్లో జగన్ దీనిపై స్పందించారు. బీపీలు వస్తే ఇటువంటి ఘటనలు సహజం అని తేల్చి చెప్పారు. అయితే ఇప్పుడు చిరంజీవిని టార్గెట్ చేసుకోవడం పై పవన్ తో పాటు చంద్రబాబు స్పందించారు. ఈ ఘటన నేపథ్యంలో మెగా అభిమానులు ఏకతాటి పైకి వచ్చారు. చివరకు వైసీపీని అభిమానించే చిరు అభిమానులు సైతం ఆలోచనలో పడ్డారు. అయితే మునుపటిలా జగన్ బీపీలు వస్తే.. ఈ విధంగా వ్యవహరిస్తారని చెప్పలేదు. అందుకే దిద్దుబాటు కోసం సజ్జల మరోసారి మీడియా ముందుకు వచ్చారు. తమకు చిరంజీవిపై ఎటువంటి కోపం లేదని.. బ్యాంకులను మోసం చేసే వ్యక్తిని పక్కన పెట్టుకుని మాట్లాడారని.. అందుకే స్పందించాల్సి వచ్చిందని.. చిరంజీవి రాజకీయాల్లోకి వస్తే ఆహ్వానిస్తామని కూడా సజ్జల చెప్పుకొచ్చారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు.

## ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆళ్లగడ్డ..రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మెప్మా, రాజకీయ పార్టీలు, బిఎల్ ఓ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికలలో గర్ల్స్ హై స్కూల్ పోలింగ్ బూత్ లో చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా మరో మారు అలాంటి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగుతుందని ప్రజలు ముఖ్యంగా మహిళలు ఉదయం 11 గంటల లోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రలోభాలకు ఎవరు గురికారాదని డబ్బులు తీసుకొని ఓట్లు వేయడం లాంటి చర్యలకు స్వస్తి చెప్పాలని రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్రెడ్డి సూచించారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి షేక్ షర్పుద్దిన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసులలో ఎవరైనా ఇరుక్కుంటే కచ్చితంగా జైలుకు వెళ్ళవలసి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కొత్త వ్యక్తులు వేరే ప్రాంతం వారు ఎవరు ఉండరాదని స్థానికేతరులు నేరచరిత్ర కలవారికి ఇళ్లలో ఆశ్రయం కల్పిస్తే వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేసే అధికారం పోలీసు శాఖకు ఉందని తెలిపారు. 144 సెక్షన్...30 పోలీస్ యాక్ట్..ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా 144 వ సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ షేక్ షర్బుద్ధిన్ తెలిపారు. ఈ సమావేశంలో రమేష్ బాబు, మండల తాసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు టౌన్ నాతి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ప్రసంగంపై ఫిర్యాదులను పరిశీలిస్తున్నామన్న ఈసీ

న్యూఢిల్లీ: ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, అప్పుడు దేశ సంపదను ముస్లింలకు ఆ పార్టీ పంచిపెడుతుందని ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన ఓ ఎన్నికల సభలో ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే. తీవ్ర దుమారం రేపిన ఆ వ్యాఖ్యలపై పలు పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. అయితే ఆ ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ చెప్పింది. కాంగ్రెస్‌తో పాటు సీపీఐ పార్టీలు ప్రధాని మోదీ స్పీచ్‌పై ఫిర్యాదు చేశాయి. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, ప్రజల సంపదను ముస్లింలకు పంచుతామని కాంగ్రెస్ తెలిపిందని, దేశ వనరులపై తొలి హక్కు మైనార్టీలకు ఉంటుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ చేసిన వివాదాస్పద ప్రసంగాన్ని పరిశీలిస్తున్నామని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. మోదీ వ్యాఖ్యలు విద్వేషపూరితంగా, ఓ మతాన్ని టార్గెట్ చేస్తున్నట్లుగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని ప్రధానిపై ఈసీ చర్యలు తీసుకోవాలని సీపీఐ జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## అమేథీ నుంచి రాబర్ట్ వాద్రా పోటీ..? చర్చకు దారితీస్తున్న పోస్టర్లు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పుడు అందరి కళ్లూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమేథీ నియోజకవర్గంపైనే ఉన్నాయి. గాంధీ కుటుంబానికి ఈ స్థానం కంచుకోట అన్న విషయం తెలిసిందే. గతంలో ఈ స్థానం నుంచి సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు ప్రాతినిథ్యం వహించారు. అయితే, 2019లో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయారు. అమేథీతోపాటు పోటీ చేసిన వయనాడ్‌లో మాత్రం రాహుల్ గెలుపొందారు. దీంతో ఈసారి కూడా ఈ స్థానం నుంచి స్మృతీ ఇరానీనే బీజేపీ తన అభ్యర్థిగా ప్రకటించింది. అయితే, కాంగ్రెస్ మాత్రం ఇప్పటి వరకూ అమేథీ నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించలేదు. రాహుల్ గాంధీ మాత్రం కేరళలోని వయనాడ్ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. వయనాడ్‌తోపాటు అమేథీ లో కూడా రాహుల్ పోటీ చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అక్కడ వెలసిన ప్రియాంకా గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా పోస్టర్లు చర్చకు దారితీస్తున్నాయి.



అమేథీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వెలుపల 'అమేథీ ప్రజలు ఈసారి రాబర్ట్ వాద్రాను కోరుకుంటున్నారు' అంటూ పోస్టర్లు వెలిశాయి. దీంతో ఈ సారి అక్కడ రాహుల్ పోటీ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఎన్నికల్లో అమేథీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాబర్ట్ వాద్రా నిలబడతారంటూ స్థానికంగా ప్రచారం జోరందుకుంది. కాగా, అమేథీ నుంచి పోటీ విషయంపై గతంలో రాబర్ట్ వాద్రా స్పందిస్తూ.. ఈ నియోజకవర్గ ప్రజలు తన ప్రాతినిధ్యాన్ని కోరుకుంటున్నారని అన్నారు. సరైన సమయంలో పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. దీంతో తాజా పరిణామాల నేపథ్యంలో అమేథీ నుంచి రాబర్ట్ వాద్రా పోటీకి దిగే అవకాశం లేకపోలేదని స్థానికంగా చర్చించుకుంటున్నారు. ఇక ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## ప్రచారంలో ప్రజా సమస్యల ఊసెత్తని మోదీ : ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతల ప్రసంగాలు చూస్తుంటే అసంబద్ధమైన అంశాలను లేవనెత్తడం కనిపిస్తుందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆరోపించారు. ప్రజలకు సంబంధించిన వాస్తవ అంశాలను మరుగునపరిచేందుకు కాషాయ నేతలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కేరళలోని వయనాద్‌లో బుధవారం జరిగిన ర్యాలీలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలు మీరు ఎదుర్కొనే సమస్యలను ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించడం లేదని దుయ్యబట్టారు. వారు అభివృద్ధి గురించి మాట్లాడరు..ప్రజల సమస్యల గురించి ప్రస్తావించారు..ప్రతి రోజూ



ప్రజలకు సంబంధం లేని కొత్త అంశాలను తెరపైకి తీసుకువచ్చి గందరగోళపరుస్తారని ప్రియాంక పేర్కొన్నారు. మీ అభివృద్ధితో సంబంధం లేని, మీ బాగోగులతో సంబంధం లేని అసంబద్ధమైన విషయాలపై మాట్లాడతారని ఆమె ఆరోపించారు. రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ధరల మంట గురించి కాషాయ నేతలు అసలు నోరు మెదపరని మండిపడ్డారు. మీడియా మొత్తం వారు లేవనెత్తే అసంబద్ధ అంశాల చుట్టూ చర్చించేలా చూసస్తూ వాటినే ఎన్నికల అంశాలుగా మలిచేందుకు ప్రయత్నిస్తారని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

## జనసేనలో చేరిన ఆరుగొలను వైసీపీ నేతలు

తాడేపల్లిగూడెం,తాడేపల్లిగూడెం. కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆరుగొలను గ్రామానికి చెందిన అడపా సూరిబాబు నార్నికార్తీక్ అడప వాసు, రూరల్ మండలం అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు బొలిశెట్టి నివాసంలో జనసేన పార్టీలో చేరారు. వీరిని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామపంచాయతీ నిధులను దారిమల్లించి పంచాయతీల్లో అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం ఎనిర్వీర్యం చేసిందని గ్రామానికి సేవ చేద్దామన్న స్థానిక నాయకుల తీర్చుకోలేని స్థితిలో పార్టీని వీడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.

## వైసిపి అభ్యర్థి నామినేషన్

నంద్యాల,నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి దాదాపు ఆరు వేల మందికి పైగా వైసిపి అభిమానులు,సిద్ధార్థ రెడ్డి అభిమానులు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి డాక్టర్ సుధీర్ ధార ర్యాలీగా శాంతి టాకీస్ మీదుగా పటేల్ సెంటర్కు చేరుకున్నారు. పటేల్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సుధీర్ మాట్లాడుతూ నా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ఈ జన సముద్రానికి కారణం ఒకరు జగన్మోహన్ రెడ్డి అయితే మరొకరు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అని అన్నారు. నేను ఎప్పటికీ మీ వాడినే అని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయాంలో జరగాల్సిన అభివృద్ధి జరిగిందని గత సభలలో పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడుతున్నామని ఇప్పుడు కేవలం ప్రతిపక్షాల మీద వారు చేస్తున్న కుట్ర మీద మాత్రమే మాట్లాడుకుందాం అని అన్నారు. టిడిపి నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మారని పార్టీ లేదని విమర్శించని నాయకుడు లేడని సొంత టీడీపీ నేతలు గతంలో నానా రకాలుగా, విచిత్ర పదజాలంతో విమర్శించిన రోజులు మరిచిపోయారా, స్థానిక టిడిపి నాయకులైన గౌరు వెంకట రెడ్డి, గౌరు చరిత లను ఎన్ని రకాలుగా దూషించారో మీ అందరికీ తెలుసు అని నేను చెప్పాల్సిన పనిలేదని అన్నారు అలాంటిది ఇప్పుడు వాళ్ళందరూ కలిసి వైసిపిని విమర్శిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు డబ్బున్న సుదీర్ఘు తెచ్చి పెట్టుకున్నారని అంటున్నారని వాళ్ళలాగా సారాయి అమ్మి భూకబ్జాలు చేసి సంపాదించిన వాళ్ళని ఎదిరించాలంటే నీతిగా సంపాదించిన సుధీర్ లాంటి వ్యక్తి కావాలని అందుకనే జగన్మోహన్ రెడ్డి గారు అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఎన్నికలకు కేవలం 20 రోజులు మాత్రమే సమయం ఉందని ఎవరు కార్యకర్తలు విశ్రమించకుండా మీ 20 రోజులు పని చేసి వైసిపి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు...

# ఐదుగురు గ్రామ వాలంటీర్లు రాజీనామా..

దొర్నిపాడు, ఏప్రిల్: 24, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండల కేంద్రమైనా దొర్నిపాడు -1,2 , గ్రామ సచివాలయాలకు సంబందించి ఇద్దరు, కొండా పురం గ్రామ సచివాలయం పరిధిలో ముగ్గురు చొప్పున మొత్తం 5 మంది గ్రామ వాలంటరీ లు బుధ వారం తమ రాజీ నామ పత్రాలను మండల ఎంపీడీఓ.పివి. సుబ్బారెడ్డి,కి అందజేశారు.. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ తమ వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛంద గా ముందుకు వచ్చి రాజీ నామాలు చేసినట్లు వారు తెలిపారు...

# సూగూరుసంస్థానమైన గ్రామంలో నూతన దేవాలయాలకు భూమి పూజ

**శిథిలావస్థకు చేరుకున్న రెడ్డి రాజుల కాలం నాటి దేవాలయాలు**

**---నూతన దేవాలయ దాతల సహకారంతో**



పెబ్బేరు శ్రీ ప్రస్థానం న్యూస్:--రాజుల కాలంనాటి సంస్థానమైన,సూగూరు గ్రామంలోబుధ వారం, ఒకే రోజు రెండు దేవాలయాలు శంకుస్థాపన,పూర్వం రెడ్డి రాజుల సంస్థానధీసుల పాలనలో సూగూరు సంస్థానంలో నిర్మించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయం, శ్రీ జనార్ధన స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకునందున గ్రామ పెద్దల నిర్ణయం మేరకు నూతన దేవాలయాలు దాతల సహకారంతో నిర్మించడానికి ఈ రోజున శంకుస్థాపన చేయడం జరిగిందని, అదేవిధంగా సుగురు గ్రామానికి ఎంతో అద్భుతమైన ఘనచరిత్ర కలిగి ఉందని,శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపినారు.ఇట్టి పూజా కార్యక్రమాలు రామకృష్ణ శర్మ నిర్వహించగా తాజ మాజీ సర్పంచ్ పెద్దికొట్ల వెంకటస్వామి,తోపాటు గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు,మాజీ ఎం,పి,టి,సి ఆంజనేయులు, మాధవుడు, జయన్న శెట్టి, బుచ్చన్న యదవ్,వేణుగోపాల్ ,వెంకటేశ్ సాగర్ ,జనార్ధన్ ,వెంకటయ్య యదవ్ ,గోపాల్ యదవ్, రాములు యదవ్,వెంకటస్వామి యదవ్ ,నారయణ ,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భాన సర్పంచ్ మాట్లాడుతూ... ధన,వస్తు రూపేన మా గ్రామ ప్రజలతోపాటు వివిధ గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు, దాతలుగా పూర్తి సహయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పెబ్బేరు మోడల్ స్కూలు'డ'కాలేజీ విద్యార్థుల విజయకేతనం

**---కళాశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా, అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందన తెలిపారు**

పెబ్బేరు శ్రీ ప్రస్థానం న్యూస్:---బుధవారం రోజువిడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు లో పెబ్బేరు ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయ దుందుభి మోగించారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హిమజ 980 మార్కులు బైపీసీలో రేణుక 981 మార్కులు ఎం ఇ సి లో విజయలక్ష్మి 895 సీఈసీ లో నాగజ్యోతి 913 లతో మరియు మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీజ 462, బైపీసీలో కళ్యాణి 430 ఎంఈసి లో కవిత 478సీఈసీ లో హేమలత 391మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా మరియు అధ్యాపక బృందం అభినందించారు




# పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు....!

**ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు...!**

ఏప్రిల్ 24 ఏలూరు (ప్రస్థానం న్యూస్) ప్రజల సుపరిపాలనకు పునాది పడిన రోజు ఈ రోజు (ఏప్రిల్ 24). ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.. ఈ పాలనకు అద్దం పట్టె వ్యవస్థే స్థానిక సంస్థలు. మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రజా పాలన గ్రామ పంచాయతీల ద్వారా జరగాలి. త్రాగునీరు, విద్యా, ప్రజా ఆరోగ్యం, వీది దీపాలు నిర్వాహన, మౌళిక సదుపాయల కల్పన, పారిశుద్యం, పౌష్టికాహారం, మహిళా శిశు సంక్షేమం, రైతు సంక్షేమం, మైనార్టీ, దళిత, గిరిజన, యువజన, దివ్యాంగు సంక్షేమం ఇలా 29 అంశాలతో గ్రామ పంచాయితీ పరిదిలో ప్రజల కోసం, ప్రజల చేత ప్రజా పాలన జరగాలని పార్లమెంట్ లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం ఏర్పడితే, అమలులోకి 1994లో వచ్చింది. ఈ ప్రజా చట్టం వచ్చి 30 సంవత్సరాలైనా.. అమలులో అడుగడుగునా అడ్డంకులే అని మేధావులు, ప్రజాతంత్రవాదులు అంటుంటారు. స్థానిక సంస్థలు బలోపేతం అవ్వాలని ఉపన్యాసాలిచ్చే వారు చట్టాన్ని తూట్లు పొడుస్తూ అమలులో జోక్యం చేసుకోవడం పరిపాటిగా మారిందని విమర్శలు కూడా ఉన్నాయి. పంచాయితీ పాలనలో పెద్దల జోక్యం, చట్టాలు అమలు చేసే అదికారుల ఉదాశీనత వెరసి పంచాయితీ పాలన కుంటుపడుతు ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా ఉంటున్నారు. ఇక గ్రామ ప్రగతికి ఉపయోగపడవలిసిన గ్రామ పంచాయితీ ప్రణాళికలు కార్యాలయ బీరువాలకే పరిమితము అవుతున్నాయని ఫోర్త్ ఎస్టేట్ కూడా చాలా సందర్భాలలో ఆధారాలతో ప్రజల ముందు ఉంచిన సంఘటనలు అందరికి తెలుసు. కొన్ని నియోజకవర్గంలో అయితే పేరుకే గ్రామ పంచాయితీల పాలన, అదికార వికేంద్రీకరణ.. కానీ జరిగేదంతా అదికారం కేంద్రంగా నియోజకవర్గం పాలన జరుగుతుందని స్థానిక సంస్థల ప్రతినిధుల ఆవేదన వ్యక్తం చేస్తున్న సంధర్భాలు ఉన్నాయి. ప్రజలు ఆలోచన కర్తలు. గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలు అమలుకు, పంచాయితీల సజావు పాలనకు, నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం రానున్న ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతం పెరగాలి.. ఓటును నగదుకు, బహుమతులకు దుర్వినియోగం చేసుకోకుండా ఏథికల్ ఓటింగ్ జరిపి ప్రజల పక్షాన నిలిచే నిజాయితీ, సమర్ధ నాయకత్వాన్ని బలపరచాలి. ప్రతి ఓటు ముఖ్యమైనదే.. ప్రతి ఓటరు సమాజ అభివృద్ధిలో భాగస్వామి. రండి.ఓటరైనా మనమందరం మే 13న మనం ఓటుహక్కును వినియోగించుకుందాం.

# దేశ ప్రజలను మోసం చేసిన మోడీని ఓడించండి




**సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుడు బతకలేని పద్ధతుల్లో ధరల మీద ధరలు పెంచి నల్లధనం గురించి అడిగితే తెల్ల మొహం వేస్తున్నారని నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపారని రానున్న ఎన్నికల్లో బిజెపి మోడీకి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో కార్పోరేట్ సంస్థలకు వేల లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల ఉపాధి కూలీల పట్ల కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఉపాధి కూలీలకు పొట్ట గొట్టేందుకుప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు రైతుల కోసం తెచ్చిన నల్ల చట్టాలు రద్దు కోసం రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేసి 700 మంది అమరులయ్యారని అదేవిధంగా 44 కార్మిక చట్టాలు నాలుగు కోడులుగా విజించి కార్మిక హక్కులను కాలురాస్తుందని దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది ఉపాధి కూలీలు పనిచేస్తుండగా వారికి కనీస కూలి పడాలంటే మూడు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో నిధులు ఇవ్వవలసి ఉండగా కేవలం 60 వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఉపాధి హామీ పథకాన్ని తీసేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు దేశ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని లేకుండా చేసి దేశంలో రాచరిక పాలన కోసం ప్రయత్నం చేస్తున్నారని కులాలు, మతాలు పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందటానికి ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన అన్నారు దేశంలో బిజెపిని బిజెపికి సపోర్ట్ చేస్తున్న మతతత్వ శక్తులను ఓడించాలని ఆయన అన్నారు ఉపాధి హామీ పథకం ఉండాలంటే కూలీలకు డబ్బులు రావాలంటే పథకం అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో మోడీని ఓడించాలని మరొక్కసారి ఆయన విజ్ఞప్తి చేశారు

రైతులు రైతుకూలీల కార్మికుల మహిళల హక్కులను కాలరాస్తున్న మోడీ రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకికవాద రక్షణకు మోడీని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలకు సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ పిలుపు నిచ్చారు నంద్యాల పట్టణంలో పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ధరలు తగ్గిస్తామని అవినీతి అంతం చేస్తామని చెప్పిన

# కర్ణాటక ముస్లింలు: జయహో

కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు భారతదేశంలో మొట్టమొదటిసారిగా భాజపా బహిరంగంగా మరియు ముస్లిం వ్యతిరేక ఎజెండాతో పూర్తి బలంతో పోరాడిన మొదటి ఎన్నికలు, కర్ణాటక మొత్తం దక్షిణ భారతదేశంలోనే ఃఏఖకి అతిపెద్ద మరియు ఏకైక సంఘీ ప్రయోగశాల. . ఉత్తరప్రదేశ్ మరియు గుజరాత్× లాగా. అక్కడ (కర్ణాటక), గత 3 సంవత్సరాలుగా ముస్లిం వ్యతిరేక సమస్యలన్నీ పూర్తి శక్తితో ముందుకు సాగాయి. ఇందులో లవ్ జిహాద్, హిజాబ్ వ్యతిరేకత, టిప్పు సుల్తాన్‌పై మొత్తం ప్రచారం, హలాల్ ఆహార వ్యతిరేకత, 4% రిజర్వేషన్ల తొలగింపు ముస్లింలు, ఐఅఅ. మొదలైనవి. ముస్లిం వ్యతిరేక ప్రచారాలన్నీ ఏకకాలంలో ఃఏఖ మరియు దాని మిత్రపక్షాల ద్వారా పూర్తి శక్తితో పోరాడారు.. ప్రమోద్ ముత్తాలిక్ నుండి పొరుగు రాష్ట్రమైన తెలంగాణా నుండి బిజెపికి చెందిన విషపు ఎమ్మెల్యే /బీజేపీ ముళ్లకంప టి రాజా సింగ్ వరకు వారు కర్ణాటకలో తమ విష ప్రచారాలను నిరంతరం నడిపారు . ముస్లింల ఓట్లు తనకు అక్కర్లేదని కర్ణాటక మాజీ మంత్రి, సీనియర్ నేత ఈశ్వరప్ప బహిరంగంగానే చెప్పారు. తాను అధికారంలోకి వస్తే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోమని దేశ హోంమంత్రి బహిరంగంగానే ముస్లిం వ్యతిరేక ప్రకటనలు ఇస్తున్నారు. దేశ ప్రధానమంత్రి మొత్తం దేశ పౌరులకు సంరక్షకుడు, కానీ అతను కూడా బహిరంగంగా ముస్లింలకు వ్యతిరేకంగా వచ్చి "బజరంగ్ బలి కీ జై"తో ఓటు వేయాలని పిలుపునిచ్చాడు. ఆయన ఉద్దేశ్యం ఏమిటంటే, అతను హిందువుల ఓట్లను మాత్రమే కోరుకుంటున్నాడు. కానీ ఈ పరిణామలతో ముస్లింలు మరియు క్రిస్టియన్లు బీజేపీ కి ఓటు వేయడం మానుకున్నారు. ఇదంతా ఏకకాలంలో కొనసాగింది. సంఘ్ బాణాలన్నీ ఏకకాలంలో కర్నాటక ముస్లింలను తగులుతూనే ఉన్నాయి మరియు సంఘ్ మరియు ఃఏఖ యొక్క అన్ని విష బాణాలను ఎదుర్కొంటూ కర్ణాటక ముస్లింలు ఏమి చేసారు???? ముస్లింలు మౌనంగా ఉన్నారు , నిశ్శబ్దంగా వారు వారి రోజువారి వ్యాపారంలో నిమగ్నమై ఉన్నారు , తన పిల్లలకు నిశబ్ధముగా ఎలా మెలగాలో , నిశ్శబ్దంగా వారి చదువుపై ఎలా దృష్టికేంద్రికరించుకోవాలో చెప్పారు. సహజంగానే కర్ణాటక ముస్లింలు అత్యంత మతపరమైన ఐక్యత, ఆర్థికంగా సంపన్నులు మరియు విద్యాపరంగా అధిక అక్షరాస్యులు. వారు తోటివరితో సహనంగా బాగా ప్రవర్తిస్తారు. వ్యాపారాలలో ఒకరికి ఒకరు సహకరించుకుంటారు. ముస్లింలు అందరు సమానంగా ఎదగటానికి సహకరిస్తారు. మొత్తం దేశంలోని ముస్లింలు ఇలాగే మారితే వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు మరింత బలపడతాయి. సంఘ్, బీజేపీ రెచ్చగొట్టే విషపు బాణాలన్నింటిని ఎదుర్కొంటూ కర్ణాటక ముస్లింలు మౌనంగా ఉన్నారని, ఎలాంటి రియాక్షన్, రోడ్డుపై ఊరేగింపు, నిరసనలు లేవన్న వ్యూహాన్ని గతం లో కర్ణాటకలో మనం చేసాము.. బీటజూతి యొక్క హిజాబ్ అమ్మాయిలు తప్ప. ముస్లింలు మౌనంగా తమ బలాన్ని కూడగట్టుకుంటూనే ఉన్నారు మరియు అవకాశం దొరికిన వెంటనే ఇలాంటి రాజకీయ దాడికి పాల్పడ్డారు. టిప్పు సుల్తాన్ పాత మైసూర్‌లో బిజెపి మరియు దాని శక్తులన్నీ ఓడిపోయాయి మరియు బిజెపిని ముస్లింలు ఓడించారు, ముస్లింలు అందరినీ ఏకికృతం చేసారు. అదే వారి వద్ద ఉన్న బలం. ఓల్డ్ మైసూర్‌లోని 64 స్థానాల్లో వ్యూహాత్మక ఓటింగ్ జరగడంతో బీజేపీ 3 స్థానాలకు పడిపోయింది. ఆది బీజేపీ కి బలమైన ఎదురుదెబ్బ. ఇక్కడే బీజేపీ పతమనం మొదలై ఆందోళన చెందింది. రీసెంట్ గా ఎన్నికలకు ముందు

నా మిత్రుడు బెంగుళూరు వెళ్ళినప్పుడు డ్రై ఫ్రూట్స్ పెద్ద షోరూమ్ కి వెళ్ళాడు. ఆ షాప్ ఓనర్ ముస్లిం. మా స్నేహితుడు అతనికి సలాం చేసిన తరువాత, కర్ణాటక ఎన్నికలు ఎలా జరగబోతున్నాయి అడిగితే, ఆ షాప్ ఓనర్,దయచేసి రాజకీయాల గురించి మాట్లాడవద్దని అన్నాడు . మరియు అతనికి చాలా చోట్ల ఇలాంటి సమాధానాలు వచ్చాయి. ?? మొత్తంమీద, ఇది వ్యూహం: కర్నాటక ముస్లింలు, బీజేపీ అల్లరి మూకల చర్యలకు ప్రతిస్పందించడం లేదా వీధుల్లో నిరసనలు చేయడం తమకు ప్రయోజనం లేదని మరియు తమ కుటుంబాలకు ఙ తమ జాతికి హాని కలిగిస్తుందని అర్థం చేసుకున్నారు. అందుకే వారు మౌనంగా ఉండి "తాలీమ్, తిజారత్ మరియు తర్బియాత్"లో నిమగ్నమై ఉన్నారు మరియు అవకాశం వచ్చిన వెంటనే, కర్ణాటక ముస్లింలు , తన తల నుండి ఒక నిరంకుశ పాలకుడి భారాన్ని దించేసారు మరియు ఃతీజూ 72 అల్లరి సంస్థల స్వేచ్ఛను హరించివేశారు . జరిగిన ఎన్నికల్లో నిరంకుశ పాలకులను, అల్లరి మూకలను ఎలా ఎదుర్కోవాలో కర్ణాటక ముస్లింలు దేశానికీ నేర్పారు. దయచేసి సమాచారం గురించి తెలుసుకోవడం మరియు నేర్చుకోవడం కోసం దయచేసి ముస్లిం సమూహాలకు మరియు ముస్లిం సోదరులకు పంపండి.

# ఎంపీ సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తాం

**వైయస్ఆర్ సిపి కర్నూలు అభ్యర్థి బి.వై. రామయ్య నామినేషన్ దాఖలు**

**హాజరైన రీజనల్ కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ**

**సంక్షేమం, అభివృద్ధే ప్రచార అస్త్రాలు**

జగన్ మాట ఇచ్చాడంటే తప్పడనేది ప్రజలకు ధృడమైన నమ్మకం కర్నూలు;24-04-2024బుధవారంసార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు లోక్‌సభతో పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని వైయస్ఆర్ సిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య, రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకన్నా ముందు బి.వై. రామయ్య కార్యాలయంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా బి.వై. రామయ్య, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సాగిన జనరంజక పాలనలో"జగన్ మాట ఇచ్చాడంటే తప్పడని ప్రజలకు దృఢమైన విశ్వాసం ఉందని, అందుకే వైయస్ఆర్ సిపి మ్యానిఫెస్టో కోసం పేదవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షురాలు సిద్ర సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఫలితంగా వారంతా రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారని కొనియాడారు

# ప్రజలే భూమా బలం.

**ఆళ్లగడ్డలో టిడిపి జెండా ఎగరడం ఖాయం.**

**ప్రజాగలం రోడ్డు షోలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ప్రజలే భూమా బలము ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం. బుధవారం మండల పరిధిలోని బీరవోలు, ఎల్లా వత్తుల, పెద్ద కంబలూరు, చిన్న కంబలూరు గ్రామాలలో ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ ప్రజాగళం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో మన రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ యాదవ్, రామ నరసింహ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, యర్రం ప్రతాపరెడ్డి, యర్రం మనోహర్ రెడ్డి, జంగా పెద్ద పుల్లారెడ్డి, జంగా వెంకటేశ్వర రెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 12 రోజుల ఇంటర్న్షిప్ కార్యక్రమం..

**వృత్తి విద్య వల్ల చాలా లాభాలు..**

**ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు..**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రం తువ్వ పల్లె తిప్ప సమీపంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల భాగంగా లెవెల్ -4 (ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం) విద్యార్థులకు రుద్రవరం లోని వాసవి స్టూడియో అండ్ జిరాక్స్ మరియు లెవెల్ -2(10వ తరగతి) విద్యార్థులకు నరసాపురం గ్రామంలోని మీసేవ సెంటర్ లో 12 రోజుల ఇంటర్న్షిప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు మాట్లాడుతూ టెక్నికల్ నైపుణ్యం వల్ల విద్యార్థులలో వృత్తి యందలి నైపుణ్యంతో పాటు అనుభవ పూర్వక జ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేపించిన ఒకేషనల్ ట్రైనర్ హరికృష్ణను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఇంటర్న్షిప్ కంప్లీట్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పదిమంది పేకాట రాయుళ్లు పట్టివేత గడివేముల ఎస్ ఐ బి టి వెంకటసుబ్బయ్య..




శ్రీ ప్రస్థానం - పాణ్యం ప్రతినిధి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని దుర్వేసి గ్రామ పొలివేరలో బుధవారము పదిమంది పేకాట ఆడుతుండగా గడివేముల ఎస్ఐ బి టి వెంకటసుబ్బయ్య తన సిబ్బంది చే పట్టుకుని వారి నుండి 41000/ - వేల రూపాయలు, మరియు ఎనిమిది మోటార్ సైకిళ్ళు పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య తెలిపారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757